# అడల్ట్స్ ఓన్లీ కథ

బద్దిగం పాండురంగారెడ్డి

# ఆశలూ - అనుభవాలూ

''ఏమండీ! మీ మామయ్యగా రమ్మాయి సరోజ చనిపోయిందట!'' నేను ఉలిక్కిపడి అటు తిరిగాను. కమల చేతిలో పోస్టుకార్డు ఉంది.

''ఎవరు వ్రాశారు?''

''సరోజ చెల్లెలు అన్నపూర్ణ.. మొన్న మీరు వెళ్ళింది వీళ్ళింటికే కదూ?''

''అవును''

''ఆమె దేనితోనయినా బాధపడుతూ ఉందా అప్పటికి?''

''అబ్బే, లేదే!'' అన్నాను. కానీ నాకు వెంటనే వాళ్ళింటికి వారం రోజుల క్రితం వెళ్ళిన రోజు గుర్తుకొచ్చింది. శారీరకంగా ఆమెకే జబ్బూ లేకపోవచ్చును. మానసికంగా ఆమె తప్పక బాధపడుతూంది.

ఒక్కసారి గతమంతా కళ్ళముందు నిలిచింది.

★ ★ ★

సరోజ మా మేనమామ పెద్దకూతురు. నాకు జ్ఞాపకం వచ్చినప్పటి నుంచి సరోజను నా భార్యగా వ్యవహరించేవారు. సరోజ కూడా ఎక్కువగా వాళ్ళమ్మ దగ్గర కంటే మా అమ్మ దగ్గరే పెరిగింది. మా మధ్య బాల్యం నుంచీ పేరుకుంటూన్న సన్నిహితతత్వానికి ఎవరూ అడ్డురాలేదు. కనీసం రోజుకొక్కసారయినా సరోజనూ నన్నూ భార్యాభర్తల సంబంధంతో ఎవరో ఒకరు సంబోధిస్తూనే ఉండేవారు. అందుచేత మా మనసుల్లో కూడా ఆ భావం ముద్ర పడిపోయింది.

ఇంటర్ పాస్ కాగానే నాకు ఇంజనీరింగు సీటు వచ్చింది. అప్పటికి నాకు ఇరవయ్యేళ్ళు. కాలేజీకి వెళ్ళేముందు అత్తయ్యగారి ఊరు వెళ్ళాను.

అప్పటికి సరోజకు పదహారేళ్ళు. మా అమ్మ కోరికపైనే పుష్పవతి ఐనా సరోజను చదివిస్తున్నారు. ఆమె యస్. యస్. సి పాసయింది.

నేను వాళ్ళింటికి వెళ్ళగానే అత్తయ్య ముందు వాకిట్లో కనబడింది. వాళ్ళ రెండో అమ్మాయి అన్నపూర్ణకు జడవేస్తోంది. నన్ను చూడగానే ఎంతో సంతోషంతో పలుకరించింది. అయిదు నిమిషాలు అక్కడ కూర్చుని ''సరోజెక్కడత్తయ్యా?'' అన్నాను.

''పెరట్లో కూర్చుంది వెళ్ళు'' అంది అత్తయ్య నవ్వుతూ.

సరోజను వెనుకనుంచి చూసి ఆశ్చర్యపోయాను. ఆమెను నేను చూసి ఆరు నెలలే అయింది. అయినా ఈ ఆరు నెలల్లోనూ ఎంతో ఎత్తయిపోయింది.

సద్దు చేయకుండా నేను వెనుకకు దగ్గరగా వెళ్ళి నుంచున్నాను. సరోజ చాలా సీరియస్‌గా ఇంటర్మీడియట్ కోర్సులో ట్రిగానొమెట్రీ చేస్తూంది. ఒక ప్రోబ్లెమ్ సగం చేసి ఆలోచిస్తూంది. నాకెంతో ఆశ్చర్యం, సంతోషం కలిగాయి.

''పైనా క్రిందా క్రాస్ స్క్వేర్ తీటాతో డివైడ్ చేస్తే లెక్క వచ్చేస్తుందిగా'' అన్నాను.


సరోజ ఉలిక్కిపడి వెనక్కు తిరిగి లేచి కూర్చుంది.

''బావా!'' ఆమె ముఖంలో దొర్లిపోయే సంతోషతరంగాలు నాకింగా గుర్తున్నాయి.

''ఎంతసేపయింది బావా వచ్చి?'' ఆమె ముఖంపై సంతోషముద్ర ఇంకా చెరగ లేదు.

''ఇప్పుడే అయిదు నిమిషాలవుతుంది''

ఆమె నన్ను నఖ శిఖ పర్యంతం



చూస్తూంటే నేనూ ఆమెను చూశాను.

''బాగా కండపట్టావే!'' అన్నాను నేను.

''ఎక్కడా?'' ఒకసారి తన శరీరంవైపు చూసుకుంది.

''అంతగా కాదు. అక్కడక్కడ'' అన్నాను జారిపోతున్న ఆమె ఓణీ వైపు చూస్తూ.

''ఛీ!'' అని సిగ్గుతో తలొంచుకుంది.

''నిలబెట్టి ఆ మాట్లాడటమేమిటే సరూ! లోపలికి తీసుకువచ్చి రెండు మామిడిపళ్ళయినా కోసిపెట్టు'' మధ్యలో అత్తయ్యకంఠం వినిపించింది.



''నడు బావా!'' అని సరూ ఉత్సాహంగా నా వైపు చూస్తూ లోపలకు దారి తీసింది.

''కాలేజీలో చేరుతున్నావా?'' అన్నాన్నేను.

''కాలేజా! ఈ ఊరునుంచి రోజూ వెళ్ళి రావడానికి వీలు కాదుగా. అమ్మా, నాన్నా వద్దన్నారు. నేను ఒక్కత్తెనూ అక్కడ ఉండి చదువుకోవటం వాళ్ళకు ఇష్టంలేదు''

మామిడిపండు ముక్కలు కోసి వెండి పళ్ళెంలో వేసి ముందుకు తోసింది తినమని కళ్ళతో చెపుతూ.

''నువ్వూ?'' అన్నాన్నేను.

''ఇప్పుడే తిన్నాన్నేను''

''ఫరవాలేదు!'' అని నేనో ముక్క తీసి సరోజ పెదవులకు అందించాను. పొంగిన బుగ్గలు సిగ్గుతో కందగా, ఓర చూపు చూస్తూ పెదవులు తెరిచింది.

ఆరోజు రాత్రి భోజనాలు చేసి వెన్నెల్లో కూర్చుని ఎన్ని కలలు కన్నామో లెక్కలేదు. పెళ్ళయిన తరువాత నేను ఉద్యోగం చేస్తూంటే, తాను చదువుకోవచ్చుననీ, కావలిస్తే ఆమె కూడా ఉద్యోగం చేయవచ్చుననీ.. ఇంకా అనుభవానికందక ఊహల్లోనే ఉన్న మా దాంపత్య జీవితాన్ని గురించి ఇద్దరం ఏవేవో పిచ్చిపిచ్చిగా మాట్లాడుకున్నాము.

ఆశకూ, అనుభవానికీ-గాలికీ, ఘన పదార్థానికీ ఉన్నంత తేడా వుంది. మనిషి జీవితంలో అల్లల్లా విధి పేర్చిన అనుభవాలను ఆశల గాలులు ఊదివెయ్యలేవు. చలనం లేని అనుభవాలు అంగుళమైనా కదలకుండా అలాగే కూర్చుని ఉండగా ఆశలు మాత్రం ప్రపంచాన్నంతా చుట్టి రాగలవు.

మా విషయంలో కూడా అంతే అయినది. నేను ఇంజనీరింగు మూడవ సంవత్సరం చదువుతూండగా మా కుటుంబాల మధ్య ఏవో మనస్పర్ధలు చెలరేగాయి. ఎందుకో కారణం అప్పుడంతగా నేనూ పట్టించుకోలేదు. ఇప్పటికీ తెలీదు. నాకూ, సరోజకూ పెళ్ళి తన కంఠంలో ప్రాణముండగా జరగదని నాన్న మామయ్యతో అన్నాడట. నాకు ఇవన్నీ ఇంకా ఇంటికి రాకుండానే తెలిశాయి. ఆ తర్వాత కొద్దిరోజులలోనే సరోజ పెళ్ళి కూడా నిశ్చయమయిపోయినట్లు తెలిసింది. అనుక్షణమూ నా మనసు సరోజ కోసం పలవరించడం మొదలుపెట్టింది. నాన్న మనస్తత్వం నాకు తెలుసు. నాకూ సరోజకూ పెళ్ళి జరిగితే నేను ఇంట్లో కాలుపెట్టనక్కర లేదనీ తెలుసు. సరోజను పెళ్ళి చేసుకు తీరాలని ఎన్నోసార్లు అనిపించింది. కానీ పునరాలోచనలో అమ్మా నాన్నల ఆశలూ, నా పట్ల వారి మమతా నన్ను వెనుకంజ వేయించాయి. ఐనా ఒకసారి సరోజను చూడాలి. చూడకుండా ఉండలేను. వెంటనే అక్కడనుండే అత్తయ్యగారింటికి బయలుదేరాను.

ముందు మామయ్య కనిపించాడు. నేను కొంచెం బెదిరాను.

''బాగున్నావురా! రా లోపలకు రా'' అన్నాడు.

ఆ మాటల వెనుక వెనుకటి ఆత్మీయత ఉంది. కాని వాటిలో, లేదా బహుశా మామయ్య ముఖంలో ఏదో భేదం ఉంది. అది నేను దూరమయ్యాననే కావచ్చు.

నాకు మామూలుగా అన్ని మర్యాదలూ జరిగాయి. కాని గతంలోని సంతోషమే ఎవరి ముఖంలోనూ లేదు. సరోజ నాకంటికే కనబడలేదు. ఏది కావలసి వచ్చినా అన్నపూర్ణే అందిస్తూండేది.


మామూలుగా భోజనం చేసి పెరట్లో మంచం మీద పడుకున్నాను. అరగంట తర్వాత మంచం ప్రక్కగా వెళ్ళిపోతూ సరోజ కనబడింది.

''సరూ!'' ఆతృతగా పిలిచాను.

సరోజ ఆగింది.

## ప్రేమ సరే, పెళ్లి సంగతి...?

**'ధూమ్-2'లో ఐశ్వర్య గ్లామరస్ గెటప్‌లలో దర్శనమిచ్చినా ఆమె కంటే బిపాషా బసుకే బోల్డు మార్కులు పడ్డాయని సినీ పండితుల ఉవాచ. ఆ మాటే బిపాషాతో అంటే- 'ఆ సినిమా సంగతి ఎలా వున్నా ఇకపై నేను బికినీల్లో నటించడానికి దూరంగానే వుండదల్చుకున్నాను' అని సెలవిచ్చింది. జాన్ అబ్రహాంతో వేరే తారల ప్రేమాయణాల వార్తల గురించి అడిగితే- నా గురించి కూడా బోల్డన్ని పుకార్లు వచ్చాయి. అలా అని నన్ను జాన్ అపార్థం చేసుకోలేదే? అలాగే నేను కూడా. గత ఐదేళ్లుగా మా ప్రేమ నిరాటంకంగా కొనసాగుతోంది. ప్రేమలో అంత మాధుర్యం వుంది' అని చిలకపలుకులు చెబుతున్న బిపాషా- పెళ్లి గురించి మాత్రం తేల్చిచెప్పడం లేదు.**



''ఇటురా!''

ఆమె దగ్గరకు వచ్చింది.

''ఒక్కసారి కంటికి కూడా కనబడకూడదా!''

సరోజ తల వంచుకుంది. నేను లేచి నిల్చున్నాను. పరిపూర్ణమైన యవ్వనంలో, వెన్నెల వెలుగులో దేవకన్యలా ఉంది ఆమె.

''అత్తయ్యేం చేస్తోంది?''

''అన్నం తింటూంది''

''మామయ్య?''

''పొలం కాపలాకు వెళ్ళాడు''

నేనామె భుజాలపై చేతులు వేశాను. రెండు నిమిషాలు ఇద్దరం అలాగే నిలుచున్నాము. నా మెదడులో ఏవో కోరికలు విచ్చలవిడిగా చెలరేగుతున్నాయి. శరీరం ఉద్రేకపూరితమైంది. రెండు చేతులతో ఆమెను దగ్గరకు తీసుకోబోయాను.

''వద్దు బావా!'' ఆమె చేతులు అడ్డు పెట్టింది.

''ఒక్కసారి సరూ!''

''వద్దు''

''నేనంటే నీకిష్టం లేదా?''

సరోజ తలెత్తి నా కళ్ళల్లోకి చూసింది. నేను చూడలేక తల దించుకున్నాను.

''నువ్వేది కోరినా కాదనలేను బావా! నన్ను బలహీనురాలిని చేయకు నన్ను బ్రతుకనీ!'' పూడిపోతున్న గొంతుతో ఒక్కసారి నా చేతులు మెల్లగా విదుల్చుకొని పరుగెత్తుకొని లోపలికి వెళ్ళిపోయింది సరోజ.

ఆకాశం వంక చూస్తూ చేజారుతున్న రత్నాన్ని అందుకోలేక దాన్ని చేజిక్కించుకోలేక అర్ధరాత్రి వరకూ అలాగే ఉన్నాను.

ఆ మర్నాడు ఉదయమే లేచి నేను వెళ్ళిపోయాను. వెడుతూంటే సగం తెరచిన వీధి కిటికీలోంచి నా వైపు చూస్తూ రెండు చేతులూ జోడించింది సరోజ.

సరోజ పెళ్ళికి మా వాళ్ళు వెళ్ళలేదు. నేనూ వెళ్ళలేదు. ఆ తరువాత తిరిగి నేను సరోజను చూడలేదు. ఆమె భర్త గోపాలం. హైస్కూలులో నా క్లాస్‌మేట్. బక్కగా ఎముకలు కనబడుతూ ఉండేవాడు.

అయిదేళ్ళ తరువాత నేను ఎమ్.ఇ. కూడా పూర్తి చేసి ఒక స్టీల్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీలో చేరాను. నేను ఒక సంవత్సరంలో సరోజను చాలావరకు మరిచిపోగలిగాను. రెండు సంవత్సరాల క్రితం భిలాయ్‌లో సెటిల్ అయిన ఒక ధనవంతుడి కూతురు కమలతో నాకు వివాహమైంది.

కమల సాంగత్యంలో ఒకటి రెండుసార్లు సరోజ తిరిగి మనసులో మెదిలినా కమలను చూస్తూ సరోజను పూర్తిగా మరచిపోయాను.

నాకు నేను పనిచేస్తున్న స్టీల్‌ప్లాంట్ ద్వారా రెండేళ్ళు జర్మనీలో ట్రయినింగుకు వెళ్లే అవకాశం వచ్చింది.

ఆ సమయంలో మమ్మల్ని అందరినీ విషాద సాగరంలో ముంచి నాన్నగారు మమ్మల్ని విడిచి వెళ్ళిపోయారు.

మామయ్యా, అత్తయ్య కూడా చూడటానికి వచ్చారు. కానీ సరోజ రాలేదు. ఏదో మాటల సందర్భంలో అత్తయ్య నడిగాను. ''సరోజ ఎలా వుంది?'' అని.

అత్తయ్య గుడ్లనీరు కుక్కుకుంది. కానీ జవాబు చెప్పలేదు.

నాన్న పోయి మూడు నెలలయింది. నేనింక జర్మనీ వెళ్ళేందుకు రెండు నెలలు టైముంది. ఈ లోపునే చెల్లెలి పెళ్ళి చేసేయాలని మరీ పట్టుదలగా ఉంది అమ్మ. సరోజ వాళ్ళ ఊళ్ళో మెడిసన్ చదువుతున్న ఒక పిల్లవాడు ఉన్నాడంటే వారం రోజుల క్రితం చూడటానికి వెళ్ళాను.

అదొక కొత్త అగ్రహారం. ఆ ఊళ్ళో ఇళ్ళు కట్టి నాలుగయిదేళ్ళే అవుతుంది. సరోజ భర్త గోపాలం అన్నలతో ఆస్తి పంచుకుని పొలాలకు దగ్గరగా ఉంటుందని ఈ ఊళ్ళో ఇల్లు కట్టుకున్నాడట!

రోడ్డుమీదికి ఉంది ఈ ఊరు. బస్సు దిగగానే దుమ్ము రేపుకుంటూ వెళ్ళిపోయింది బస్సు. ఊరంతా ఇటో ఇరవై, అటో ఇరవై పెంకుటిళ్ళు. చుట్టూ కొంతమేర కొబ్బరితోటలు. వెనుక వరిచేలు.

పదడుగులు ముందుకు వేయగానే పనసకాయలు రెండు నెత్తిమీద పెట్టుకొని ఓ మధ్యవయస్కుడు కనబడ్డాడు.

''గోపాలంగారి ఇల్లేదండీ!'' అన్నాన్నేను.

''తిన్నగా వెళ్ళండి. ఆ చిట్ట చివర కుడిచేతి మీదుగా ఉన్న ఇల్లే'' అన్నాడాయన వ్రేలితో ఇంటిని చూపుతూ.

అన్ని ఇళ్ళకూ మరో యాభై గజాల దూరంలో వేరుగా ఉంది ఆ ఇల్లు. వెళ్ళి ఇంటి గుమ్మం ముందు నిలుచున్నాను. వీధిలోంచి పెరటివరకూ అన్ని తలుపులూ తీసి వున్నాయి. కానీ ఎక్కడా మనుషుల అలికిడి లేదు.

''గోపాలంగారూ!'' గొంతెత్తి పిలిచాను.

నా కేక విని కాబోలు ఎవరో లోపల నుంచి వస్తున్నారు.

''గోపాలం ఇంట్లో ఉన్నాడాండీ?'' అని ప్రశ్నించబోయి అతను దగ్గరకు రాగానే చివరి మాటలు అలాగే మింగేసి గుడ్లప్పగించి చూస్తూ నిలబడిపోయాను.

## సంచలనాల మల్లిక!

**మల్లికా షెరావత్ అంటేనే సంచలనం. ఆమె సృష్టించిన తాజా సంచలనం ఏంటంటే- అంతర్జాతీయ పురుషుల పత్రిక 'మాగ్జిమ్' ఇండియన్ ఎడిషన్ తాజా సంచిక కవర్ పేజీపై అతి తక్కువ దుస్తులతో దర్శనమిచ్చింది మల్లిక. 'మాగ్జిమమ్ మల్లిక-మినిమమ్ క్లోత్స్' అంటూ కేప్షన్ పెట్టి- ఇక అంతకన్నా మా కామెంట్ ఏమీ లేదు- ఫోటో చూడండి చాలు- అంటూ 'మాగ్జిమ్' మాగజైన్ వాళ్లు రాయడంతో ఈ సంచిక హాట్ హాట్‌గా అమ్ముడుపోతోందిట.**

''ఏమిరోయ్ ఏంటిలా దిగావ్? రారా! లోపలకు రా!'' అంటూంటే ఆ వచ్చేది గోపాలం అని గ్రహించి ఎంతో ఆశ్చర్యపోయాను. కుక్కలా ఉండే వాడు తొనలు దేరి దుక్కలా అయిపోయాడు.

''ఎంతగా మారిపోయావు గోపాలం?'' నా ఆశ్చర్యాన్ని వ్యక్తపరచలేకుండా ఉండలేకపోయాను.

''ఇంజనీరుగారు ఇంట్లో కాలు పెట్టడంతో మా ఇల్లు పావనమయింది. నువ్వూ బాగా మారిపోయావోయ్! ఐదేళ్ళయింది నిన్ను చూసి'' గోపాలం భుజం మీద చేయి వేసి లోపలకు తీసుకు వెళ్ళాడు. వాకిట్లో వాల్చిన మంచం మీద కూర్చున్నాను.

''సరోజా! ఎవరొచ్చారో చూడు''

గాజుల చప్పుడయి తల త్రిప్పి అటు చూశాను. వాడి శూలం గుండెలో గుచ్చినట్లయింది.

పూవులా మృదువుగా బంతిలా వంపులు తిరిగిన సొంపులతో అందంగా ఉండే సరోజ తోటకూర కాడలా వ్రేలాడిపోతూ ప్రాణాలు కళ్ళల్లో పెట్టుకొని ఉంది. లోపలకు పోయి గుంటలు పడిన కళ్ళల్లోంచి విషాద సందేశం వినబడుతూంది. నునుపుగా పొంగివుండే చెక్కిళ్ళు అణగిపోయి కణత ఎముకలు పైకి కనబడుతున్నాయి. ఉన్నతంగా ఉబికి వచ్చిన ఆమె రొమ్ముల ఉనికే కనబడటం లేదు.

''బాగున్నావా బావా?'' అంది చేతులు చీర కొంగుకు తుడుచుకుంటూ వచ్చి సరోజ. ఎందుకో అంత నీరసంగా ఉన్నా ఏదో చెప్పలేని ఆనందం ఆమె ముఖమంతా ఆవరించుకుని వుంది.

''ఆ! బాగానే ఉన్నాను'' అన్నాను బలవంతాన.

ఒక్క క్షణం నిశ్శబ్దం.

''వినగానే నమ్మలేకపోయాను నేను మామయ్య పోయాడంటే. పాపం ఏ జబ్బూ లేదు. రెండు లంఖణాలన్నా చేసి ఎరగడు ఎప్పుడూ'' అంది సరోజ నాన్నను గుర్తుతెస్తూ.

నేను బరువుగా నిట్టూర్చాను.

చివరకు నేను జర్మనీ వెడుతూన్నట్లు వెళ్ళబోయే ముందు చెల్లాయి పెళ్ళి చేసేసి వెడదామని ఉందనీ చెప్పాను.

''ఈ ఊళ్ళో విశ్వనాధంగారట! వాళ్ళబ్బాయి మెడిసన్ చదువుతున్నాట్ట! అతనికిద్దామని అనుకుంటున్నాము. పిల్లను చూసి వెళ్ళమని చెప్దామని వచ్చాను'' అన్నాను గోపాలం వైపు తిరిగి.

''అద్భుతం! పిల్లవాడు బంగారం లాంటి వాడు'' అన్నాడు గోపాలం.

మరో అరగంట పిచ్చాపాటీ మాటలాడుకున్న తరువాత ''ఓసారి అలా విశ్వనాధంగారింటి వైపు వెళ్ళొద్దామా గోపాలం?'' అన్నాను.

సరోజ ఇచ్చిన కాఫీ పుచ్చుకొని ఇద్దరమూ బయలుదేరాము.

పిల్లవాడు బాగానే వున్నాడు. నేను పెళ్ళి చూపులకు రమ్మని చెప్పాను. సరేనన్నారు.

తిరిగి వచ్చేటప్పటికి కను చీకటి పడుతూంది. ఆరోజుకు ఉండిపొమ్మన్నాడు గోపాలం. పాలేరను కుంటాను పిలిస్తే పెరట్లోకి వెళ్ళాడు.

''ఈరోజు ఉండకపోతే నన్ను చంపుకు తిన్నట్టే'' అంది సరోజ ధ్గగరగా వచ్చి సూటిగా కళ్ళలోకి చూస్తూ.

కాదనలేకపోయాను.


భోజనాలయ్యాయి. వాకిట్లో పట్టెమంచం మీదే నాకు పక్క అమర్చింది సరోజ. మంచం మీద పడుకొని గోపాలంతో కబుర్లు చెపుతూనే వున్నాను. నాకెప్పుడు నిద్రపట్టిందో నాకే తెలీదు.

కళ్ళు తెరిచాను. మల్లెపూల వాసన గుప్పుమంది. ఎవరో పక్కలో కూర్చున్నట్లుంది.

''బాగా నిద్రపట్టింది బావా నీకు'' సరోజ కంఠం.

## మేకప్ లేని సదా

**సినీ తారల్ని ముఖ్యంగా నేటి తారల్ని మేకప్ లేకుండా చూద్దం అంటే కాస్త కష్టమే కదా! ఆ సంగతి సదా కూడా అంగీకరిస్తుంది. 'మేకప్ లేకుండా తెరమీద కనిపిస్తే ఏదోగా వుంటుంది. ఆడవాళ్లు అందంగా కనిపిస్తేనే కదా బావుంటారు. నేనీమధ్య 'ఉన్నాలే ఉన్నాలే' అనే తమిళ చిత్రంలో అస్సలు మేకప్ లేకుండా నటించాల్సి వచ్చింది. కేవలం ఒక పాటలో మాత్రం కాస్తంత మేకప్‌తో కనిపిస్తాను. నాకే కాస్త ఎబ్బెట్టుగా అనిపించింది. అఫ్‌కోర్స్ ఆ పాత్రకి కావాల్సినట్టు దర్శకుడు నన్ను అలా నటింపచేసారు' అని సెలవిచ్చింది సదా.**



ఉలిక్కిపడి లేవబోయాను.

''పడుకో భయం లేదు-నేనేమీ చెయ్యనులే'' లేవబోయిన నన్ను మెల్లగా వెనక్కి తోసింది సరోజ.

నేను చేసేది లేక అలాగే ఉండిపోయాను.

''గోపాలం..'' పరిస్థితి అర్థంగాక గొణిగాను నేను.

''ఆయన ఇంట్లో లేరు'' అంది సరోజ.

నేను ఆశ్చర్యపోతూ అలాగే పడుకున్నాను. సరోజ నా జుట్టులోకి వ్రేళ్ళు పోనిచ్చి తలనిమురుతూంది.

''ఏం బావా! ఏదైనా మాట్లాడు'' అని కొంచెం ఆగి ''మీ ఆవిడ ఎలా ఉంటుందో నేను చూడనే లేదు'' అంది. ఆమె చేయి నా చెంపల దగ్గర ఆగిపోయింది. తిరిగి నా పెదవుల దగ్గరకు వచ్చింది.

''సరోజా!'' నేను మెల్లగా పిలిచాను.

సరోజ నావైపు తల తిప్పలేదు.

''ఊఁ'' అంది అటే చూస్తూ.

''ప్రపంచంలో అమాయకత్వమంతా మూట కట్టుకున్నట్లు కనిపించే నీవు ఇంత పెద్దదానిలా అయిపోయావేమిటి?'' అన్నాను.

''అనుభవాలు మీద నుంచి దొర్లిపోతూంటే అమాయకత అలాగే ఉంటుందా?''

''ఏమో! నిన్ను చూడగానే నా మనసులో లక్ష ప్రశ్నలు మెదిలాయి. తెలియని బాధ ఏదో గుండెల్లో గూడుకట్టుకుంది. నాకు ఏది ముందడగాలో తెలీటం లేదు. నువ్వే చెప్పు సరోజా నీ గురించి.. అవును కాని గోపాలం ఎక్కడికి వెళ్ళాడు?''

''పొలం వైపు''

''ఇప్పుడు పొలమా?''

సరోజ మాట్లాడలేదు. ఆమె చెక్కిళ్ళ మీద నుంచి కన్నీళ్ళు కారిపోయాయి. ప్రక్కకు తిరిగి కళ్ళు తుడుచుకుంది.

''సరూ!'' నేను లేవబోయాను.

నేను లేవకుండా ఆమె నామీద వాలిపోయింది.

''ఇంకోసారి పిలు బావా! మళ్ళీ ఒక్కసారి పిలు''

''ఏమిటీ పిచ్చి సరూ! నాతో చెప్పు. నీ ముగ్ధత్వాన్నీ, నీ అందాన్నీ, నీ సంతోషాన్ని దోచుకున్న నీ అనుభవాలు నాకు చెప్పు''

సరోజ నన్ను గట్టిగా పట్టుకుంది.

''చెపుతాను బావా! నీకు చెప్పాలనే నిన్ను నిద్రలోంచి లేపాను. కొంచెంసేపుండు నీ గుండె కొట్టుకుంటున్న చప్పుడు వింటూంటే నాకెంత ఆనందంగా ఉందో తెలుసా? కొంచెం సేపు ఈ హాయిని అనుభవించనీ. చెపుతాలే. అంతా చెప్తా. ఆయన తెల్లవారే వరకూ రారు''

ఓ పావుగంట అలాగే ఉండిపోయింది సరోజ. తరువాత మెల్లగా తలెత్తి ఇంకా ముందుకు జరిగింది. నా పెదవులకు దగ్గరగా తన పెదవులు వుంచి చెపుతూంది.

''మనవాళ్ళ మధ్య మనస్పర్థలు రాగానే నాకు బైట సంబంధాలు చూడటం మొదలుపెట్టారు మావాళ్ళు. ఆయన ఆస్తి, పైకి కనబడే తీరు మావాళ్ళను మోసపుచ్చాయి. వ్యక్తిగతంగా దంపతుల మధ్య ఉండే సంబంధాలు తీరును బయట మనుషులు ఊహించటం కష్టమేమో! పెళ్ళి కుదిరినప్పటి నుంచి నాకు నిన్ను మరచిపోవటం ఎంతో కష్టతరమైంది. కలలోనూ, మెలకువలోనూ నువ్వే నా భర్తవనుకునేదాన్ని. నువ్వు నావాడవు కావడం లేదని తెలిసి నేనెంత ఏడ్చానో చెప్పలేను బావా! అయినా అమ్మా నాన్న కోసం ఏ అఘాయిత్యం తలపెట్టలేదు. నా మనసు అక్కడ దాకా కూడా పోయింది.

అయినా నా మనసు ఆయన వైపు త్రిప్పుకునేందుకు, నిన్ను మరిచిపోయేటందుకు శాయశక్తులా ప్రయత్నించాను. దాంపత్య జీవితంలోని ఆనందాన్ని నేను పొందగలిగినా లేకపోయినా ఆయనకు మాత్రం పూర్తిగా అందివ్వాలనే ఉద్దేశ్యంతో ఆయనను గుడ్డిగా పూజించడం మొదలుపెట్టాను. ముళ్ళను పువ్వులు పూజిస్తే లాభమేముంటుంది-చిల్లులు పడటం తప్ప.

కొత్తలో ఒక్క క్షణం ఆయన నన్ను దూరంగా ఉండనిచ్చేవారు కాదు. అలా అని ఆయన సామీప్యంలో ప్రేమలో ఉన్న తీరు లేదు. గాఢపు కోరిక లేని ఘాటు మాత్రమే. సున్నితమైన పరిమళం మధురమైన మత్తు గొలుపుతుంది. సువాసనైనా మితిమీరి ఉంటే తలపోటు వస్తుంది.

ఆ వేళా ఈవేళా లేక ఆయన శక్తి ఉన్నంతసేపూ నన్ను నలిపివేసేవారు. అర్థంలేని ఆ కసిలో ఒక్కోసారి రక్తం వచ్చేటట్లు కొరికేసేవారు కూడా. నేను ఏడ్చేదాన్ని బాధకు తట్టుకోలేక. ఆయన పని అయిపోయిన వెంటనే కాలితో తన్నేసేవారు నా మాట అయినా ఆలోచించకుండా. ఎదుటిమనిషి మనసును గురించి ఆలోచించే శక్తి.. శక్తి, అదను, ఓపిక ఆయనకు లేవు. ఆ క్షణానికాక్షణణ బట్టలన్నీ పీకేసేవారు. కాస్త నేను సిద్ధమయ్యేటప్పుకి ఒళ్ళంతా రక్కులతోనూ, గిల్లులతోనూ హూనమయిపోయేది. ఇంక దేనికయినా ఉత్సాహం, ఉద్రేకం ఎక్కడ నుంచి వస్తాయి. మూలుగుతూ కళ్ళనీళ్ళు నింపుకొని కూర్చునేదాన్ని. కాస్త మూలుగు వినబడేటప్పటికి బుసలు కొడుతూ తగిలే చోటు, తప్పేచోటు చూసుకోకుండా గుద్దేవారు.

ఆయన అన్నవన్నీ ఆ క్షణంలో జరిగిపోవాలి. లేకపోతే ఏమో ఏం జరుగుతుందో నేను చెప్పలేను. ఇంతెందుకు- నా

## కరీనా ఆనందం!

**పాత 'డాన్'లో హెలెన్ చేసిన 'ఏ మేరా దిల్' పాటకి కొత్త 'డాన్'లో డాన్స్ చేసిన కరీనా కపూర్‌కి బోల్డన్ని ప్రశంసలు వచ్చిపడ్డాయి. ఇప్పటికీ ఆ పొగడ్తల వర్షం కొనసాగుతూనే వుందిట. 'హెలెన్ లాంటి గొప్ప డాన్సర్ చేసిన పాటకి నేను కూడా నర్తించడం నిజంగా నా అదృష్టం. ఆవిడ చేసిన దాంట్లో కొద్ది శాతమైనా చేసి మెప్పించినందుకు ఎంతో ఆనందంగా వుంది' అని సంబరపడుతున్న కరీనాని హెలెన్ 'కరీనా నువ్వు చాలా బాగా చేశావు' అంటూ ఈమధ్య ఓ పార్టీలో తెగ మెచ్చేసుకుందిట.**



జుట్టు మూడు వంతులు ఆయనే పీకేశారు. నిన్ను ఈ పరిస్థితులలో ఎంత ప్రయత్నించినా ఎలా మరచిపోగలను బావా!'' సరోజ చెప్పడం ఆపి నా పెదవులకు తన పెదవులాన్చి బలంగా చుంబించింది. నేను తప్పించుకుందామని ప్రయత్నించినా ఆమె పట్టు విడిపించుకోలేకపోయాను.

''ఇది చాలదన్నట్లు రెండుసార్లు గర్భం పోయింది. మొదటిసారికే నా శరీరం సడలిపోయింది. మనసు మాడిపోయింది. ఇంక అప్పటి నుంచీ నేను కంటబడితే ఆయనకు కారం చల్లినట్లుండేది. నోటికొచ్చినట్లు మాట్లాడటం- ఏ కారణం చేతనయినా కాస్త అభిమానంతో నా నోట మాట వస్తే నన్ను చేతికొచ్చినట్లు కొట్టడం.

నా శరీరం మీద ఆయనకు మోజు తీరిపోయింది. ఇక నేను ఇక్కడ ఆయనకు వంట చేసి మిగిలినవన్నీ అమర్చడమే సమయానికి. అది తప్ప నా జీవితానికి పరమార్థం లేదు. ఆయన కడుపు నిండా తిని కొత్తవాళ్ళకోసం వెదుకుతూంటారు. అందుకని సాధారణంగా రాత్రులు ఇంటి దగ్గర వుండరు. అప్పుడప్పుడు కొందరు మా ఇంటికి కూడా వస్తూంటారు. వాళ్ళకు వంట చేసి నేను భోజనం పెడుతూంటాను.

ఏమో బావా! మొదట్లో వాళ్ళంటే నాకేదో ద్వేషం కలిగేది. కానీ ఇప్పుడు నాకు అటువంటి భావమే లేదు. ఒక రకంగా నాకు వాళ్ళంటే స్నేహ భావమే తోస్తుంది''

సరోజ ఆగిపోయింది. ఆమెకు కన్నీళ్ళు రావటం లేదు. పైగా సన్నగా నవ్వుతూ నా కళ్ళల్లోకి చూస్తోంది. నాకు మాత్రం ఆమె మాట్లాడిన ప్రతి మాట ఒక్కో సూదై గుచ్చుకుంది.

''నేను చాలా తెలుసుకున్నాను బావా! ఎన్నో చిన్న విషయాలు గతంలో ఎంతో పాపమనుకునే దాన్ని. అందుకే అంత ఆప్యాయంగా ఆదరించి ఆరాధించిన నువ్వు ఒక్కసారి నన్ను కౌగలించి చుంబించబోతే నేను తొలగిపోయాను. తరువాత నేను ఎన్నిసార్లు ఏడ్చానో నీకు తెలీదు. ఎందుకో తెలుసా? ఎలాగూ బురదలో కలవబోయే ఈ జీవితంలో నీ ఒక్క కోరికా ఎందుకు తీర్చలేకపోయానా అని. కానీ ఇప్పుడు నన్ను చూస్తే నీకా కోరిక కలగదు సరికదా ఇంకా దగ్గరగా వుండి ఇలా మాట్లాడుతుంటే అసహ్యం కూడా కలుగుతుంది. అవును ఇంత సిగ్గులేకుండా.. అసలు సిగ్గెందుకు బావా! నాకు దేనికీ సిగ్గులేదు'' సరోజ తిరిగి ఆగిపోయింది.

''ఎంత కష్టపడ్డావు సరూ!'' అప్రయత్నంగా నా నోటి వెంచి వచ్చింది.

సరోజ నా ముఖమంతా ముద్దుల వర్షం కురిపించింది. నాకు వెగటుగా తోచింది.

''పోనీలే వెధవ సొద. తలపోటు రప్పించినట్టున్నాను. నువ్వేదయినా చెప్పు''

నేనేమీ మాట్లాడలేకపోయాను. ఆమె చేతులు నా శరీరాన్ని తడుముతూనే ఉన్నాయి. మరో పదిని మిషాలు నిశ్శబ్దంగా గడిచాయి.

తరువాత సరోజ పూర్తిగా మంచం మీదకు సర్దుకుంది. ఓ కాలు నా మీదకు వేసింది. పైనుంచి మీదకు వంగింది.

''ఏమిటిది సరూ!'' అన్నాను.

''అవును బావా! అందం అన్ని చేతులలోనూ నిలబడదు'' ఆమె రెండు చేతులతో నన్ను బిగిగా కౌగలించుకుంది.

''అనవసరంగా ఉద్రేకపడుతున్నావు. లే సరోజా!'' అన్నాను.

కాని ఆమె లేవలేదు.

''నేను ఇన్నేళ్ళనుంచీ నీకోసం ఎదురుచూస్తున్నానంటే నమ్ము బావా! ఎలా అంటే నేను చెప్పలేను. ఎంత ప్రయత్నించినా నిన్ను మరచిన క్షణం లేదు. నేను ఆయన కౌగిలిలో వున్నా కళ్ళు మూసుకుని అనుభవించేది నిన్నే. కాదనకు. ఆరోజున నీ కోరికను నేను తీర్చలేకపోయాను. నేను నీచురాలిని. నాకంటే నువ్వెంతో గొప్పవాడివి బావా- ఈరోజు నువ్వు నా కోరిక తీర్చాలి. దీనికోసమే నేను బ్రతుకుతూన్నది''

''ఎంత దీనంగా గడిచినా నీ జీవితంలో మచ్చ లేదు. ఈ ఒక్కరోజు భాగ్యం నీకెంత సేపునిలబడుతుంది?''

''నా జీవితంలో మచ్చలేదంటున్నావా? అవునులే! గాయం మానితే గదా మచ్చపడటం. నిత్యమూ రగులుతూన్న గాయానికి మచ్చేమిటి? నా జీవితంలో వెలుగే లేదు. నీతో ఈ బంధమే నాకు మచ్చయితే నేను నిత్యం నా మనసులో నీతో ఎంత విచ్చలవిడిగా సంచరిస్తున్నానో నీకు తెలీదు''

''సరూ!''

''నేనూ మనిషినే బావా! నాకూ కోరికలుంటాయి. ఎదురుచూడటంలో బాధ ఊహిస్తే తెలీదు''

''వద్దు సరోజా! ఇది మంచి పని కాదు'' నేను బలవంతాన లేవబోయాను. సరోజ ఏమనుకుందో ఏమో, నన్ను వెనక్కు తోస్తూ మంచం మీద నుంచి లేచిపోయి, మంచం దిగి నిలబడింది.

''పడుకో బావా! నిద్ర వస్తూన్నట్లుంది. అనవసరంగా నీకు నిద్రాభంగం కలిగించినట్లున్నాను''

సరోజ గొంతు బిగిసిపోయింది.

''అపార్థం చేసుకోలేదులే. వద్దు- మసిబారిపోయిన నా జీవితంలో వెలుగు లేకపోయినా ఫర్వా లేదు. కానీ దేదీప్యమానంగా వెలుగుతూన్న నీ జీవితంలో మచ్చవద్దు'' ఆమె వెళ్ళిపోయింది.

రాత్రంతా నిద్రపట్టక తెల్లవారకట్ల లేచిపోయిన నాకు గోపాలం నవ్వుతూ కనిపించాడు.

కాలకృత్యాలు తీర్చుకొని సరోజ చేసిన ఉప్మా, కాఫీ సేవించి ప్రయాణమయ్యాను.

''మీ బావను భోజనం చేసి వెళ్ళమను సరోజా!'' అన్నాడు గోపాలం నవ్వుతూ.

జవాబు చెప్పని సరోజ పెదవుల మీద జీవం లేని చిరునవ్వొకటి వెలిసింది.

గోపాలానికి కనబడకుండా తలుపు ప్రక్కకు పోయిన సరోజను చూసి ''వస్తాను సరోజా!'' అన్నాను.

సరోజ కళ్ళు మూసుకుని రెండు చేతులూ జోడించింది. నా మనసు ఆర్ద్రమయింది. ఆ దృశ్యం నా మనసులో అలాగే నిలిచిపోయింది. అంతే! అదే సరోజను ఆఖరిసారి చూడటం.

★ ★ ★

చాకలికి బట్టలు వేస్తూ నా జేబులోంచి ఏదో కాగితం తీసి చూస్తోంది కమల.

''ఏమిటది?'' అన్నాను నేను దగ్గరకు వెడుతూ. ఆ పాంటు వైపు చూశాను. అది సరోజా వాళ్ళింటికి వెళ్ళినప్పుడు వేసుకుని వెళ్ళింది. కమల చేతిలో కాగితం తీసుకొని చూశాను.

''బావా!

ఆశలు అందరికీ ఉంటాయి. ఒక్కొక్క ఆశనే అనుభవంలో చవి చూసినవారు వాటిని మరచిపోయి కొత్త ఆశలు ఏర్పరచుకుంటారు. ఆ ఆశలు తీరని వారికి గతం తవ్వుకోవడం కంటే గత్యంతరం లేదు. నీ మనసు నొప్పిస్తే క్షమించు-

-సరోజ''

అప్రయత్నంగా కళ్ళనిండా నీళ్ళు నిండాయి.

''సరోజ అంతటి అభాగ్యురాలు మరణించడమే మంచిది కమలా!'' అన్నాను కళ్ళు తడుచుకుని, ప్రశ్నార్థకంగా నా వైపు చూస్తున్న కమలతో.

☆

